# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**చిత్తూరు | తిరుపతి**

మంగళవారం | 18 మార్చి 2025 | పేజీలు 9


## శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఏపీ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపం లో వేద పండితులు వేదశీర్వచనం అందించ గా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనం అనంతరం స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని కోరుకున్నానన్నారు. విభజన సమయంలో, గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంతగానో నష్టపోయింది. భగవంతుని దయతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొనే అవకాశం వచ్చింది. పార్టీలకు అతీతంగా కలసికట్టుగా కృషి చేసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. శ్రీవారి కళ్యాణం అమరావతిలో అద్భుతంగా జరిగింది. దైవ భక్తికి ఎలాంటి పార్టీలు మనఃశుద్ధితో చేసిన ఏ దైవ కార్యక్రమం అయిన అద్భుతంగా సాగుతుందని, 14 వేల పంచాయితీలలో పార్టీలకు అతీతంగా ఉగాది పండగ జరుపుకోవాలని కోరుతున్నానన్నారు.



## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

- **118 కేంద్రాల్లో పరీక్షలు రాసిన విద్యార్థులు**
- **20746 మంది విద్యార్థుల్లో 64 విద్యార్థులు**
- **11 సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాల పరిరక్షణలో పరీక్షలు**
- **ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్, 40 సెట్టింగ్స్ స్క్వాడ్ పర్యవేక్షణలో నిర్వహణ**
- **కొన్ని సెంటర్లలో కనిపించని ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విద్యాధరి జిల్లా విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు సోమవారం జరిగిన పరీక్షా కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న సరళని స్వయంగా పరిశీలించారు. ఈమేరకు ఇన్‌చార్జ్ కలెక్టర్ విద్యాధరి నగరంలోని గిరింపేటలో ఉన్న నగరపాలకసంస్థ పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. 10 పరీక్షలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 118 సెంటర్లలో 21వేల 258 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా అందులో 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలను ఎప్పటికప్పుడు పరివేక్షించేందుకు ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్, 40 సెట్టింగ్స్ స్క్వాడ్ విద్యాశాఖ అధికారులు నియమించారు. పరీక్షల నిర్వహణలో సమస్య ఆత్మకంగా గుర్తించిన 11పరీక్షా కేంద్రాల్లో సీసీ కేమెరాలను ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో పోలీసు యాక్ట్‌ను అమలుపరిచి పరీక్షలను నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన

మిగతా 2లో



## ప్రాణమున్న శివలింగ క్షేత్రం...

ప్రపంచంలో ఏకైక శివాలయం

# శ్రీకాళహస్తీశ్వరాలయం

- **శ్రీకాళహస్తీశ్వరాలయానికి అపురూప ఖ్యాతి**
- **దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశంలో పంచభూత లింగాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన వాయు లింగ క్షేత్రం శ్రీకాళహస్తి. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు స్వయంగా కొలువుదీరి ఉండటంతో పాటు.. ఇక్కడి శివ లింగానికి ప్రాణం ఉండడమే నిదర్శనం. అని భక్తుల విశ్వాసం. సృష్టి స్థితి లయ కారకుడైన పరమేశ్వరుడికి అఖండ భారతదేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో క్షేత్రంలో శివలింగానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంటుంది. వీటన్నింటిలో ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన కాశీ క్షేత్రానికి, అక్కడ లింగ రూపంలో కొలువైన విశ్వనాథున్ని అత్యంత మహిమాన్వితంగా భావిస్తారు. కానీ ఆ క్షేత్రం కంటే కూడా మహిమ గల ప్రదేశంగా ఓ క్షేత్రాన్ని భావిస్తారు. అదే దక్షిణ కైలాసంగా పిలువబడే

మిగతా 8లో



## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం-2025 బ్యానర్ ఆవిష్కరణ

- **క్షయ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారణ చికిత్స పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్ నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ బ్యానర్‌ను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ చికిత్స గురించి ప్రజలలో అవగాహన తీసుకురావడం ద్వారా ఈ ప్రాణాంతక వ్యాధిని అంతం చేయవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంస్థలే కాకుండా ప్రభుత్వేతర సంస్థలు కూడా క్షయవ్యాధిని అంతం చేయడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో 24 పంచాయతీలను టి.బి ముక్త్ పంచాయతీలుగా గుర్తించడం జరిగిందని, అందులో 2 పంచాయతీలలో గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు లేనందున ఆ పంచాయతీలకు వెండి ప్రశంసా పత్రాలు, మిగిలిన పంచాయతీలకు కాంస్య ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ నినాదమైన 'అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు' అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, డీఎల్ ఏటిఓ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, రుయా హాస్పిటల్ టిబి సిడి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావ్, డాక్టర్ రవిరాజు, డాక్టర్ రాజా ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






## రాజకీయ ఆధిపత్యాన్ని రూపొందించడానికి పెద్ద కుట్ర

- **హత్య కేసులో ఐదు మంది నిందితులలో ఇద్దరు అరెస్ట్**
- **ముగ్గురి కోసం గాలింపు చర్యలు : ఎస్పీ మణికంఠ చందోలు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో మార్చి 15వ తేదీ జరిగిన రామకృష్ణ హత్య కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మణికంఠ చందోలు సోమవారం పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈ హత్య అకస్మాత్తుగా జరిగింది కాదని, పుంగనూరు ప్రాంతంలో అక్రమ రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు రూపొందించబడిన ఒక పెద్దకుట్రలో భాగమన్నారు. గతఐదేళ్లుగా అనేక అక్రమ కార్యకలాపాలు, భూ ఆక్రమణలు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు జరిగాయన్నారు. ఈ కేసులో రామకృష్ణ ఒక రైతు అని ఈయన టీడీపీలో

మిగతా 2లో

## డిగ్రీ కళాశాల భూములను కాపాడండి సార్

నాయుడుపేటలో కదం తొక్కిన విద్యార్థులు

8లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (మంగళవారం)

సెహరి : 5.02 (బుధవారం)

## అసెంబ్లీలో టెన్నిస్ ఆడుతున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు అనంతరం విజయవాడ క్రికెట్ స్టేడియంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి క్రీడలలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 250 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అర్జీదారు లను గౌరవ ప్రదంగా కుర్చీ ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. వీరితో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కూడా పాల్గొన్నారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై కలెక్టర్ అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపారు. పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించా రు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు సిబ్బంది అందించారు. శాఖల వారీగా రెవెన్యూ -165, వాటర్ రిసోర్స్-4, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -8, పోలీస్ శాఖ-17, ఎస్ ఎస్ఎల్ఆర్ -7, ఎక్సైజ్ శాఖ -1, పంచాయతీ రాజ్ -13, సివిల్ సప్లై -6, విద్యా శాఖ -1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1, ఎంప్లాయ్మెంట్ -2, రూరల్ డెవలెప్మెంట్-1, ఏపిఎస్ ఆర్టిసి- 2, రూరల్ ప్రోవర్టి-4, కాలేజ్ ఎడ్యుకేషన్-1, ఉన్నత విద్య-1 , నేషనల్ హైవేస్-2, ఏపిఎస్పిడిసిఎల్-4 , హౌసింగ్ -2, సాంఘిక సంక్షేమ శాఖ-5, గిరిజన సంక్షేమ శాఖ-1, ఐసిడిఎస్-1, వెరసి 250 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని, పీజీఆర్ఎస్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా చూడాలి

### సకాలంలో పన్నులు వసూలు చేయండి... కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఎక్కడా భూగర్భ డ్రైనేజీ కాలువల



లీకేజీలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 35 వ వార్డులో డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ అధి కారులతో కలసి పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు, అనంతరం కార్యాలయంలో అధికారు లతో కలసి సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భూగర్భ డ్రైనేజీ కాలువల లేకేజీలపై పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు తగు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ముఖ్యంగా అస్థిపన్నులు, నీటి పన్నులు తదితర పన్నులను అధికారులు, సిబ్బంది సమన్వ యంతో వ్యవహరించి సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలం లో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు కమిషనర్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్



యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరు లు ఉన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం కనిపించింది. దీంతో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైంది. అయితే కొన్ని కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స శిబిరం సకాలంలో నిర్వహించలేకపోయారు. మరికొన్ని కేంద్రాల్లో విద్యార్థులు కూర్చునేందుకు సరైన డెస్కు లేకపోవడంతో సంబంధిత కేంద్ర చీఫ్ సూపర్డెంట్లు అప్పటికప్పుడు కుర్చీలను ఏర్పాటు చేయడం కనిపించింది. అలాగే కొన్ని ప్రైవేటు పాఠశాల సెంటర్లలో ఆ పాఠశాలకు సంబంధించిన అధ్యాపకులు లోపలే ఉండడం పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఆంక్షలు విరుద్ధమే అయినా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది గాని



వారిని ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం.







## రాజకీయ ఆధిపత్యాన్ని రూపొందించడానికి పెద్ద కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

ఒక రాజకీయ కార్యకర్తగా గుర్తింపు పొందాడని ఆయన ప్రాంతంలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి అని ఫిబ్రవరి నెలలో రామకృష్ణకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకటరమణాకు మధ్య గొడవలు జరిగాయని ఈ ఘటనపై ఇరు వర్గాలపై పరస్పరం కేసులు నమోదయ్యాయని ఈ ఘర్షణ క్రమంగా తీవ్ర రూపం దాల్చిందని ఈ కేసు పై పుంగనూరు ఇన్స్పెక్టర్ తగిన ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ఉద్రిక్తతలు పెరిగి చివరకు 15 మార్చి రామకృష్ణ దారుణ హత్యకు దారి తీసింది అన్నారు ఈ కేసు లో వెంకటరమణ ఎం రెడ్డప్ప రెడ్డిలను అరెస్ట్ చేసామని మిగిలిన మహేష్ త్రిలోక్ నాయుడు రజిని ల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు కుట్ర వివరాలు తెలుపుతూ రెడ్డప్ప రెడ్డి పుంగనూరు ఎం.ఎల్.ఎ రామచంద్ర రెడ్డిఅనుచరుడు ఇతడు హత్యకు ముందు, తర్వాత నిందితులతో నిరంతరంగా ఫోన్ సంభాషణ కలిగి ఉన్నాడని నిందితుడు పుంగనూరు నియోజకవర్గ రాజకీయ నాయకులైనటువంటి అక్కిసాని భాస్కర్ రెడ్డి ఎస్ వెంకట రెడ్డి యాదవ్ చెంగారెడ్డి మొదలుగుణ వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారన్నారు నిందితులు పలు భూ ఆక్రమణలు బెదిరింపు ఘటనలలో గతంలో పాల్గొన్నట్లు ఆధారాలున్నాయన్నారు ఈ హత్య కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న రాజకీయ ఆధిపత్య పోరులో ఒక భాగమని పోలీసులు నిర్ధారించడమైనది అన్నారు చిత్తూరు జిల్లా పోలీసులు న్యాయాన్ని నిలబెట్టేందుకు కట్టుబడి ఉన్నారు అని ఈ కేసువివక్షతకు తావు లేకుండా దర్యాప్తు జరిపి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు ఎంతటి వ్యక్తులైన చట్టానికి అతీతులు కారన్నారు ఈ విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రభాకర్, పుంగనూరు ఇంచార్జ్ సిఐ రామ్ భూపాల్ పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ నిరసన దీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ నిరసన దీక్ష చేపట్టాడు. సాధు సంఘాలతో కలసి తిరుమలలోని శ్రీవారి ఆలయం ముంగిట ధర్నాకు దిగి వివాదం సృష్టించారు. తిరుమలలో ఎలాంటి దీక్షలకు, ధర్నాలకు అనుమతి లేదు. కానీ నిబంధనలను అతిక్రమించి దర్శనానికి వెళ్తున్న



ట్లు ఆలయం ముందుకు వెళ్లిన రామచంద్రయాదవ్‌ను అతనితో వచ్చిన సాధు సంఘాలు నిరసనకు దిగటంతో అటు పోలీసులు, ఇటు విజిలెన్స్ సిబ్బంది కంగుతిన్నారు. వెంటనే షాక్‌లో నుంచి తేరుకున్న పోలీసులు రామచంద్ర యాదవ్‌ను అరెస్ట్ చేసిన బక్రపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరుమలలో వరుస అపచారాలు జరుగుతున్నాయి. అలిపిరి వద్ద ముంతాజ్ హోటల్లో నిర్మాణం ఆపాలంటూ వెంకన్నకు విన్నపం అంటూ కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన రామచంద్ర యాదవ్, సాధు సంఘాలు నిరసనకు దిగాయి. నిరసన ఘటనపై డీఎస్పీ విజయ్‌శేఖర్‌బాబు స్పందించారు. తిరుమలలో ధర్నాలు, రాజకీయ ప్రసంగాలు చేపట్టకూడదని రామచంద్ర యాదవ్‌కు నోటీసులు జారీ చేశామన్నారు. నోటీసులు తీసుకొని, మా షరత్తులకు అంగీకారం తెలిపారన్నారు. తిరుమలకు నడక మార్గం గుండా చేరుకుని, అన్నదానంలో భోజనం చేశారని, వైకుంఠం వైపు వెళ్లకుండా అఖిలాండ వద్దకు వచ్చి ధర్నాకు దిగారన్నారు. తిరుమలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం నిషేధమని చెప్పిన విన లేదన్నారు. మా మాట వినకుండా దర్నాకు దిగా రని వెంటనే అరెస్ట్ చేశా మన్నారు. చట్టాని అతిక్ర మించి ధర్నాకు దిగారు కాబట్టి చర్యలు తీసు కుంటామన్నారు.



## కబ్జాదారుల నుంచి రక్షించాలని రైతు వేడుకోలు

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** కబ్జాదారుల నుంచి తన భూమిని తనను కాపాడాలని రైతు జిల్లా అధికారులతో మొరపెట్టుకున్నాడు సోమల మండలం పంచాయతీ కేంద్రం ప్యాటూరుకు చెందిన గోవిందుకు తన తల్లి పేరున 58-4లో 0.35 సెంట్లు భూమి ఉంది అదే సర్వ నంబర్లు మరొక మహిళకు 0.15 సెంట్లు భూమిని కొనుగోలు చేసింది అయితే ఆ మహిళ అధికారులతో కుమ్మక్కై తన తల్లి లింగమ్మ పేరున ఉన్న భూమి పక్కనే 58-3లో రఘుపతి పేరున ఉన్న 0.21 సెంట్లు స్థలాన్ని పూర్తిగా కబ్జా చేసిందని గోవిందు ఆపోయాడు అదేవిధంగా లింగమ్మ పేరున ఉన్న 51-1లో గల 0.50 సెంట్ల భూమిలో బోరు వేసి ఉండే బోరు మోటారు తొలగించి బోరు లేకుండా చేస్తున్నారని ఆరోపించాడు. కబ్జాదాల నుంచి తనకు ప్రాణభయం ఉందని అధికారులు ప్రభుత్వం న్యాయం చేయాలని రైతు గోవిందు కోరుతున్నాడు. ఈ మేరకు చిత్తూరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించినట్లు రైతు తెలిపాడు.



## మసీద్ అభివృద్ధికి సహకరిస్తున్న అధ్యక్షునికి సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో ఉన్న మసీద్ పెద్దగా ఎన్నికైన హమీద్ ఖాన్‌ను మాజీ ఉప ముఖ్య మంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి సోమవారం సాయంత్రం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముస్లింలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అక్కగారిపేట పొలాల వద్ద సోమవారం చోటుచేసుకుంది. అక్కగారిపేట వద్ద నున్న పంచర్ షాప్ వద్ద ఉన్న పొలాల్లో స్థానికులు ఓ వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గమనించారు. వెంటనే 108 ద్వారా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే వ్యక్తి మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు వెల్లడించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె. నాగరాజు తెలిపిన వివరాలు మృతుడు ముమ్మారెడ్డి గుంట గ్రామానికి చెందిన వలిపి హరీష్ (24)గా గుర్తించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## గిరిజనులకు పక్కా ఇల్లు నిర్మించాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మేమంటున్నది ఆక్రమిత స్థలం కాదంటూ మాపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారంటూ మాకు న్యాయం చేయాలంటూ నాయుడుపేట భూపయ్య కాలనీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ కాలేజ్ మైదానాన్ని భూపయ్య కాలనీ గిరిజనులు ఆక్రమించుకుని గుడిసెలు నిర్మించుకున్నారని వాటిని వెంటనే ఖాళీ చేయించి ప్రభుత్వం మైదానానికి చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో ఈ వివాదంపై గిరిజనులను వివరణ కోరగా వారు పైవిధంగా స్పందించారు. కూటమి ప్రభుత్వా నికి చెందిన రాజకీయంగా పై స్థాయిలో ఉన్న ఒక భూస్వామి గతంలో ఒక ఎన్నికల్లో మా కాలనీవాసులు ఆయనకు ఓట్లు వేయనని చెప్పామన్న కోపంతో మాపై కక్ష పూర్తి చర్యలకు పాల్పడుతున్నారని మాకు న్యాయం చేయాలని కోరుకున్నారు. డిగ్రీ కాలేజ్ స్థాపించక ముందు నుంచే మేము ఈ కాలనీలో ఉంటున్నామని మా కాలనీ ఏర్పడ్డాక డిగ్రీ కాలేజీ వచ్చిందని అలాంటిది మేము కాలేజీ స్థలాన్ని ఆక్రమించుకోవడం ఏంటని వారుప్రశ్నించారు. నాయుడు పేట సిపిఎం పార్టీ నాయకులు శివకవి ముకుందా మాట్లాడుతూ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ చెపుతున్న దాంట్లో నిజం లేదని రాజకీయ ఒత్తిళ్లకు లోబడి అభం శుభం ఎరుగని అమా యకపు విద్యార్థులను రెచ్చగొట్టి ఇలా గిరిజనులపైకి పంపడం ఎంతవరకు న్యాయమని ఇలాంటివి ఒక కళాశాల ప్రధాన అధ్యాపకుడు చేయవలసిన పని కాదన్నారు. గిరిజనులు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని గిరిజన పై జరుగుతున్న అన్యాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం పోరాడుతామని తెలియజేశారు.



## ప్రొఫెసర్ అభయ్ కరందికర్‌ను కలిసిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేసిన ప్రొఫెసర్ అభయ్ కరందికర్ భారత ప్రభుత్వ కార్యదర్శి, సైన్స్ అండ్ టెక్నాలజీని సోమవారం పుష్ప గుచ్ఛాలతో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్. అనంతరం సెక్రటరీ తో పాటు కలిసి శ్రీ పద్మావతి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు.

# మా భూమి కబ్జా చేశారు.. న్యాయం చేయండి

### కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తమ భూమి కబ్జా చేశారని న్యాయం చేయండి అంటూ వీకోట మండలం ముందరం దొడ్డి గ్రామస్తులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. బాధితులు వెంకట్రమణప్ప మాట్లాడుతూ ముందరం దొడ్డి గ్రామంలో తమకు రెండు ఎకరాల స్థలం ఉండేదని 20 ఏళ్ల క్రితం తన తండ్రి ఆర్థిక ఇబ్బందులతో 50 వేల రూపాయలకు రెండు ఎకరాల పట్టా భూమిని 50వేల రూపాయలకు అదే గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి తాకట్టు పెట్టినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం మొత్తం కూలి పనుల కోసం బెంగళూరు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వచ్చి తాకట్టు పెట్టిన తవ్వ భూమిని విడిపించుకోవాలనే ప్రయత్నం చేస్తే శ్రీనివాస్ రెడ్డి దౌర్జన్యం చేస్తూ అక్రమంగా తన పేరుపై బినామీ పట్టాలు సృష్టించి దౌర్జన్యం చేస్తున్నట్టు ఆపోయారు. ఈ విషయాన్ని స్థానిక వీఆర్వో, తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులు కల్పించుకొని సెంటు భూమి కూడా లేని పేద రజకులైన తమకు న్యాయం చేయాలని బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేశారు.



## 20న పట్టుబడిన వాహనాలు వేలం



**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు ఎక్సైజ్ స్టేషన్లో 20వ తేదీన 11 గంటలకు యమహా ఫ్యాషన్ స్కూటీని 10శాతం ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవచ్చునని వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ సీఐ ప్రసాద్ స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలియజేస్తూ డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు క్రైమ్ నంబర్ 53/2024 సంవత్సరంలో వాకాడు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కేసులో పట్టుబడిన యమహా ఫ్యాషన్ స్కూటీ రిజిస్టర్ నెంబర్ ఏపీ39 బీఆర్9593 నంబర్ గల స్కూటీని గురువారం వాకాడు ఎక్సైజ్ స్టేషన్‌లోని 11గంటలకు 10శాతం ధారావత్తు కట్టి వేలం పాటలో ఎవరైనా పాల్గొని వచ్చునని తెలిపారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని కోరారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇండ్లను కూల్చేస్తారా

### కూటమి నేతల తీరును ఖండించిన కాంగ్రెస్ నేతలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సంతూరు గ్రామ సమీపంలో సుమారు20 పేద, దళితకుటుంబాలు 26 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. వారు ఇటీవల తమ కాలనికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అధికారులను, కూటమి నాయకులను నిలదీశారని అక్కసుతో, తమ పార్టీకి ఓట్లు వేయలేదని చెరువు స్థలాన్ని అక్రమించారంటూ పోలీసుల సహకారంతో జేసిబి యంత్రాలతో వెళ్లి వారి నివాస గృహాలను కూల్చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి దమనకాండ జరగడం హేయమైన చర్యగా



కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం. సోమవారం కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత కుటుంబాలను పరామర్శించి బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాడుతామని భరోసా కల్పించారు. ఆవుల గోపి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజల ను తన కన్న బిడ్డలుగా చూసుకుంటానని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పడం కానీ కూటమినేతలు మాత్రం పేదల ఇళ్లను కూల్చివేస్తూ కనీసం వారికి నిలువ నీడ లేకుండా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలు కాయ కష్టం చేసి కట్టుకున్న ఇళ్లను, తిండి గింజలను కూడా మట్టిపాలు చేశారని బాధితులు వాపోయారన్నారు. ప్రభుత్వం స్పందించి పేదలకు వెంటనే స్థలాలు చూపించి నూతన గృహాలను కట్టించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పిసిసి అధ్యక్షురాలు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడిపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు మునస్వామి, అంజప్ప, సుబ్రహ్మణ్యం, కృష్ణప్ప, నిజాం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జిల్లాకార్యవర్గ సభ్యుడు తిమ్మప్ప నాయకులు పలని, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## వేసవి తాపం. సేవా భావం

### విద్యార్థులకు శీతలపానియం పంపిణీ
### అలుపెరగని డాక్టర్ కోటేశ్వరబాబు సేవలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భానుడి ప్రతాపంతో భగ భగ మండుతున్న ఎండలు.. విద్యార్థులకు ఒంటి పూట బడులు. వేసవి తాపం తాళలేని పరిస్థితి. ఈ పరిస్థితిని గుర్తించి విద్యార్థులకు శీతలపానియాలు పంపిణీ చేయాలని నిశ్చయించుకున్నారు. ఇలా సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అలుపెరని సేవలు కొనసాగిస్తున్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం పలు ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు వైద్యుల సలహా మేరకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అనుమతితో యాపిల్, ఆరంజ్, ఓఆర్ఎస్ పానియాల ప్యాకెట్లు మరియు బిస్కెట్లు,పంపిణీ చేశారు. లోబావి గిరిజన కాలనీ, ముండ్లపూడి గిరిజన కాలనీ, అక్కుర్తి ఎస్టీ కాలనీ, మంగళపూరి, వేలవేడు, పోలీ గ్రామాల్లోని పాఠశాలల్లో గల మొత్తం 216 మంది విద్యార్థులకు ఈ పంపిణీ జరిగింది. ఇటీవలనే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 1386 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందించారు. తాజాగా ఒంటి పూట బడులతో మిట్ట మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లే విద్యార్థులు వేసవి తాపంతో వడదెబ్బలకు గురికాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ శీతలపానియాల ప్యాకెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రెండు వేల మంది విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అందులో భాగంగా నేడు 216 మంది విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఈ శీతలపానియాల పంపిణీ కార్యక్రమం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతుందని ఈ సందర్భంగా కోటేశ్వరబాబు స్పష్టం చేశారు. విద్యాభ్యాసానికే కాదు వారి ఆరోగ్యానికి కూడా తన వంతు సహకారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. హృదయంలోని కరుణా భావాలు ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కారణభూతంగా తెలిపారు. ఇదిలా ఉంటే.. అలుపెరగని కోటేశ్వరబాబు సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పీజీఆర్ఎస్‌కు ఎనిమిది ఫిర్యాదులు : చిత్తూరు కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఎనిమిది సమస్యలు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ –3, ప్రజారోగ్య విభాగం –2, రెవెన్యూ, పింఛను, ప్రధాన కార్యాలయం ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఎనిమిది ఫిర్యాదుల అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో ప్రైవేట్ బ్యాంకుల బాగస్వామ్యం పెంచండి

**- పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రైతాంగం, స్వయం సహాయ సంఘాలకు సకాలంలో రుణాలు అందేలా ప్రైవేట్ బ్యాంకుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే చర్యలు చేపట్టాలని డిమాండ్ వ్యక్తమవుతున్న నేపధ్యంలో ప్రభుత్వ పథకాలలో అమలులో ప్రైవేట్ బ్యాంకుల పాత్ర గురించి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా కిసాన్ క్రెడిట్ కార్డు, స్వయం సహాయ సంఘాలకు, మెప్మా కింద ఆర్థిక సహాయం వంటి పథకాల అమలులో ప్రైవేట్ బ్యాంకుల పాత్రను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం సవరించిన వడ్డీ రాయితీ పథకం కింద ప్రైవేట్ బ్యాంకులకు 1.5% వడ్డీ సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. తద్వారా రూ. 3 లక్షల వరకు తక్కువ వడ్డీ రేటుతో రైతులకు పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటోందన్నారు. సమయానికి రుణం చెల్లించిన రైతులకు 3% అదనపు రాయితీ అందజేయడం ద్వారా వాస్తవ వడ్డీ రేటు 4%కి తగ్గించబడిందని తెలిపారు. 2025–26 కేంద్ర బడ్జెట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత రంగ రుణ విధానం కోసం అన్ని వాణిజ్య బ్యాంకులకు, ప్రైవేట్ బ్యాంకులకు కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించిందని తెలిపారు. వ్యవసాయం, వ్యవసాయ మౌళిక సదుపాయాలు, అనుబంధ కార్యకలాపాల కోసం ప్రైవేట్ బ్యాంకులు అందించే రుణాలు ప్రాధాన్యతా రంగ రుణాలలో భాగంగా పరిగణిస్తారని పేర్కొన్నారు. అలాగే పథకాల అమలులో ప్రైవేట్ బ్యాంకుల వలన ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కారాల గూర్చి వివరిస్తూ ప్రభుత్వ సామాజిక సంక్షేమ పథకాలు గరిష్టంగా ప్రజలకు చేరేందుకు ప్రైవేట్ బ్యాంకుల సమర్థతను సమయానుగుణంగా సమీక్షిస్తామని తెలిపారు. అలాగే ప్రైవేట్ బ్యాంకులకు ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యాపారాన్ని చేపట్టే అవకాశం ఇవ్వడానికి వివిధ సూచీల ఆధారంగా మదింపు చేస్తామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ఐ గాట్ కర్మయోగి పోర్టల్‌లో కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**– ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను, సామర్థ్యాలను సుపరిపాలన పెంపొందించే దిశగా**

**ఐ గాట్ కర్మయోగి పోర్టల్ : డిఆర్‌ఓ నరసింహులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను సుపరిపాలన పెంపొందించే దిశగా.. ఐ గాట్ కర్మయోగి పోర్టల్‌లో ప్రభుత్వ ఉద్యోగులు లాగిన్ అయ్యి సంబంధిత కోర్సులు పూర్తి చేసుకోవాలని డి ఆర్ ఓ నరసింహులు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఐ గాట్ పోర్టల్‌పై ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. డిఆర్‌ఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను సామర్థ్యాలను సుపరిపాలన పెంపొందించే దిశగా.. %ఱ+శే ఝుతీఝుఎశీస్త్రఱ% పోర్టల్ నందు ప్రభుత్వ ఉద్యోగులు లాగిన్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు డిజిటల్ సాధికారిత కలిగిన అభ్యాస వాతావరణాన్ని



సృష్టించడం ఐ గాట్ కర్మయోగి పోర్టల్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ యాప్ ద్వారా రాష్ట ప్రభుత్వం 3 రకాల కోర్సు లను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నియమావళి, మిషన్ లైఫ్ పై ఓరియంటేషన్ మాడ్యూల్, పాలనలో హృదయం వంటి కోర్సులు ఉన్నాయి అని అన్నారు. ఈ కోర్సులు ప్రపంచ స్థాయి అభ్యాసం నైపుణ్య అభివృద్ధి అవకాశాలతో ప్రభుత్వ అధికారులను శక్తివంతం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మూడు కోర్సులే కాకుండా దాదాపు 1600 కోర్సులు కలవని %ఱ+ూ ఝుతీఝుఎశీస్త్రఱ% యాప్ ద్వారా వాటిని పొందవచ్చని తెలిపారు.ఎక్కువ కోర్సులు నేర్చుకొని సంపూర్ణ జ్ఞానం పొందిన ఉద్యోగస్తులందరికీ కలెక్టర్ గారి చేత ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డి డి ఓ లు అందరూ ఈ యాప్ గురించిఅవగాహన చేసుకుని తమ పరిధిలో ఉన్న ఉద్యోగులచే ఈ మూడు కోర్సులను మార్చి 20 వ తేది లోపు పూర్తి చేయవలసి ఉంటుందని అన్నారు. లాగిన్ కు సంబంధించిన సమస్యల నిమిత్తం 9652171785, 9063494729 నంబర్స్ ను సంప్రదించి తమ సందేహాలను తీర్చుకోవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ట్రైనింగ్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐ గాట్ కర్మయోగి పోర్టల్ నందు లాగిన్ కొరకు (CFMS) సి ఎఫ్ ఎం ఎస్ ఐ డి ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుందని తెలిపారు. పోర్టల్ నందు నమోదు చేసుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి 3 కోర్సు లలో టెస్ట్ లు పాస్ అయిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్, రివార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ ప్రేమ్ చంద్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్‌కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిని నగర అధ్యక్షుడు సస్పెండ్ చేయడమేంటి?

**–వైసిపి నేత బొమ్మగుంట రవి మండిపాటు**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న తనను 20 రోజుల క్రితం తిరుపతి నగర అధ్యక్షుడిగా నియమించబడిన మల్లం రవిచంద్రరెడ్డి తమ ప్రవర్తన సరిగ్గా లేదని తనను, దుద్దేల బాబును పార్టీ నుండి ఏ విధంగా సస్పెండ్ చేస్తారని ఏపీ బీసీ రజక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొమ్మగుంట రవి మండిపడ్డారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా ఒక పాఠశాలలో విద్యార్థిని హెడ్మాస్టర్ సస్పెండ్ చేస్తారే తప్ప.. విద్యార్థి హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేసిన చరిత్ర ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి విధేయుడుగా,తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డికి ప్రియ శిష్యుడిగా, నమ్మిన బంటుగా 37 సంవత్సరాలుగా ఉంటున్నానని అన్నారు. కరుణాకర్ రెడ్డి వేల పుస్తకాలు చదివారు. ఆయన నడిచిన విప్లవ రాజకీయాల్లో గాని, చేసిన ప్రజా పోరాటాలలో కానీ,తనను నమ్ముకున్న వారిని బాధ పెట్టకూడదు అని ఎక్కడా రాయలేదా కరుణన్నా అని ప్రశ్నించారు. బీసీ వర్గానికి చెందిన రజక కులస్తుడైన నేను అతి చిన్న వయసులో మీ దగ్గరకు వచ్చి మీరు పడిన బాధల్లో,మీరు చేసిన ఉద్యమాల్లో తన వంతు పాలుపంచుకున్న విషయాలన్నీ మర్చిపోయారా అని నిలదీశారు. పార్టీ నగర అధ్యక్షుడిగా బలహీన వర్గాలకు చెందిన తనకుగాని, దుద్దేల బాబుకుగాని ఇవ్వకుండా మీ కులానికి చెందిన వ్యక్తికి ఇవ్వడమేనా మీరు మాపై చూపించే ప్రేమ అని బాధపడ్డారు. రాజశేఖర్ రెడ్డిని,ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డిని ప్రేమించినందుకు ఇదేనా నాకు మీరు ఇచ్చే బహుమతి అని ప్రశ్నించారు. ఇప్పటివరకు వైయస్ కుటుంబాన్ని కానీ, భూమన కుటుంబాన్ని కానీ, వైసిపి నాయకులను కానీ ఎప్పుడూ బాధపెట్టలేదని అన్నారు. అలాంటిది మీరు నియమించిన తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వాట్సాప్ గ్రూపులో ఒక చిత్తు పేపర్ పెట్టడం జరిగింది. తనకు జరిగిన అన్యాయానికి ఆ బాధను తెలియపరచుకోకూడదా? వైసిపిలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీల బాధలు తెలియపరిస్తే.. ఏకంగా పార్టీ నుండే సస్పెండ్ చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తిరుపతి జిల్లాలో పార్టీని కాపాడుకోవాలని సూచించారు. తనకు జరిగిన అన్యాయంపై జగన్ నివాసం వద్ద ఆత్మహత్య చేసుకుంటానని స్పష్టం చేశారు.

## నాటుసారా స్థావరాలుపై ఉమ్మడి దాడులు

**పాలసముద్రం మేజర్‌న్యూస్:** మండలంలోని నర్సింహాపురం పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా చేపడుతున్న నాటు సారా స్థావరాలు పై స్థానిక ఎస్సై చిన్న రెడ్డప్ప కార్వేటినగరం ఎక్సైజ్ శాఖ సిఐ సిరీస్ దేవి ఆధ్వర్యంలో ఈ 20 మంది సిబ్బందితో కలిసి నాటు సారా ఊటపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 1000 లీటర్లు ఊట ధ్వంసం చేసి వ్యక్తిపై ఎక్సైజ్ శాఖ సిఐ సిరీస్ దేవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు స్థానిక పోలీసు సిబ్బందులు పాల్గొన్నారు. నాటు సారా తయారీ అక్రమ బెల్ట్ షాపు గంజాయి వంటి వి అక్రమ వ్యాపారం పాలు పడితే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వరాహం సంచారం!

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం వరహం నేరుగా ధ్వజస్తంభాల వద్దకు చేరుకుంది. భద్రత సిబ్బంది అంతమంది ఉన్న వరాహం దేవస్థానంలో తిరుగుతుంటే పట్టించుకునే నాథుడే లేడు. దేవస్థానం అధికారులు స్పందించి భద్రత పెంచాలని భక్తులు కోరుతున్నారు.



## చేనేత, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్

**– చేనేత, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్‌కు కాబినెట్ ఆమోదం**

**– హర్షం వ్యక్తం చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**



**నగరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపి కాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేసి, ప్రభుత్వంకు నగరి నియోజకవర్గం చేనేత, మరమ్మగ్గ కార్మికులు తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.ఎన్నో ఏండ్లు నుండి ఎదురుచూస్తున్న నగరి, పుత్తూరు లోని చేనేత, మరమగ్గ కార్మికుల కల నెరవేర్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కు దక్కిందని తెలిపారు. చేనేత లకు ఉచిత విద్యుత్ పై గతంలోనే స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు చంద్రబాబు దృష్టికి తెచ్చారని, తాను గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబుకి తెలియజేసి హామీ ఇప్పించడం జరిగిందని భాను ప్రకాష్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు నారా చంద్రబాబు నాయుడు ఉచిత విద్యుత్ అమలు చేస్తుండడం చేనేత, పవర్ లూమ్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం కు ధన్యవాదములు తెలిపారు.



# పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదును సత్వరమే పరిష్కరించండి

## – జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాధరి వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టరులు విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళాకారులకు ఆర్థికంగా చేయూతనివ్వాలి

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** చేనేత కళాకా రులకు, ఆర్థికంగా చేయూత ఇవ్వడా నికి రాష్ట్ర ప్రభుత్వం క్రృషి చేస్తోందని, జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెన్నకేశవ నాయుడు తెలిపారు. చిత్తూరులోని సీఎం ప్రైవేట్ కళ్యాణ మండపంలో చేనేత వస్త్ర కళా ప్రదర్శనను ఆదివారం సాయంత్రం ప్రా రంభించారు. గురజాల జగన్మోహన్ చారిట బుల్ ట్రస్ట్ అధినేత చెన్నకేశవ నాయుడు ఈ ప్రదర్శనను ప్రారంభించారు.ఈ ప్రదర్శన లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన హస్త కళాకారులు, డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు తయారు చేసిన చేనేత వస్త్రాలు, చెక్క బొమ్మలతో పాటు వివిధ వస్తువులతో స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెన్న కేశవ నాయుడు మాట్లాడుతూ, హస్త కళాకారులు నేరుగా విక్రయించేలా ఇలాంటి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు కిరణ్ కుమార్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

## – వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి ఏర్పాటు – కాపీయింగ్‌కు పాల్పడతే కఠిన చర్యలు – విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయండి – జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని,వేసవి అని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీటి ఏర్పాటు, అత్యవసర వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా చిత్తూరు పట్టణం గిరింపేటలోని మున్సిపల్ హై స్కూల్ నందు పరీక్షల నిర్వహణ తీరును ఇంచార్జ్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 01 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందన్నారు. జిల్లాలో దాదాపు 21 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి వసతి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షా కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు.

# హత్య రాజకీయాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం :టీడీపీ జిల్లా నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** హత్య రాజకీయాలను ఉక్కు పాదంతో అలచివేస్తామని జిల్లా టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిసురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్‌లు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం కృష్ణాపురం గ్రామంలో పట్టపగలే తెలుగుదేశం కార్యకర్త రామకృష్ణ నాయుడు కుటుంబంపై దాడి చేసి రామకృష్ణ నాయుడు ను అత్యంత కిరాతకంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని, గత వైసిపి ప్రభుత్వ పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ పరిపాలనలో చిత్తూరు జిల్లాలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు పుంగనూరు నియోజవర్గంలో అనేక అక్రమాలు, దాడులు చేసి ప్రజల ఆస్తులను కబ్జాలు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. వైసీపీ పరిపాలనలో వైసీపీ పార్టీ నేర ప్రవృత్తి చేసి ప్రజల మాన, ప్రాణ, ధన, ఆస్తులను కొల్లగొట్టే సైకోలను, గుండాలను, తయారు చేయడం జరిగిందని,



అలాంటి వృత్తి మానలేకనే వైసిపి నాయకుల ముఖ్య అనుచరులంతా ఆ నేర వృత్తిని కొనసాగించడం జరుగుతోంది శాంతిభద్రత లకు విఘాతం కలిగిస్తూ హత్యా రాజకీయాలు చేసే నేరస్తులను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉక్కు పాదంతో అణిచి వేయడం జరుగుతుందని హత్య చేసిన వెంకటరమణ అనుచరులను అరెస్టు చేయడం జరిగినదని కఠినంగా శిక్షించడం జరుగుతుందని కరుడుగట్టిన వైసిపి నేరస్థులు చేతిలో దుర్మార్గంగా చనిపోయిన రామకృష్ణ కుటుంబాన్ని అన్ని విధాల తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని తెలిప్షారు. చిత్తూరు జిల్లాలో పోలీస్ యంత్రాంగం పటిష్టంగా ఉన్నప్పటికీ కొన్ని మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలలో కొంతమంది పోలీసు అధికారులు తమ ధర్మాన్ని నిర్వర్తించకుండా నేరస్తులకు కొమ్ముకాస్తున్నారని నేరస్తులకు కొమ్ముగాసే పోలీసు అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీని జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున కోరుతున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపైనే ఉన్నదని తెలియజేస్తున్నామన్నార్ను. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ ధరణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** పెళ్లకూరు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు తన సిబ్బందితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ, స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపట్టామన్నారు.పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఎటువంటి ఇబ్బందులు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న గ్రామదేవత పోలేరమ్మ గుడి హుండీ ఆదాయం లెక్కింపు సోమవారం దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి రవి క్రిష్ణ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమాన్ని చేప ట్టారు. 55 రోజులగాను అమ్మవారి హుండీ లెక్కించారు. అమ్మవారి హుండీ ఆదాయం రూ.2,27, 405లు నగదు వచ్చినట్లు కార్య నిర్వహణ అధికారి రవిక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆకుల కుబేర మణి,విన్నమాల పెద్దాకాపు ఆరవభూమి శ్రీని వాసులు రెడ్డి, నానబాల సుబ్బారావు, బిరద వాడ. నారాయణ, రవి, న్యాయవాది పసల గంగా ప్రసాద్, మెండెం బాబు,జువ్వలపాటి మస్తాన్, అవధాని, సుధీర్, నైనప్పగారి. వేంకటేశ్వర్లు, ఆలయ పూజారి సురేష్, యుగంధర్ తదితరులున్నారు.



# బ్యాటరీల దొంగ అరెస్ట్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బ్యాటరీలు సిలిండర్లు వైర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని గంగవరం సీఐ ప్రసాద్ పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. సీఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా.... జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ డి.ఎస్.పి ప్రభాకర్ పర్యవేక్షణలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో ఇటీవల తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో అక్కడ గస్తీని ముమ్మరం చేసి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని గంగవరం మండలంలోని గంద్రాజు పల్లి నల్ల తుమ్మనపల్లి గ్రామంలో నివాసము ఉండు డ్రైవర్ వృత్తి అతని పేరు శివ అలియాస్ శివ శంకర్ (36 )సంవత్సరాలు అతని వద్ద నుండి ఎక్సైడ్ బ్యాటరీలు 4, హెచ్.పీ గ్యాస్ సిలిండర్లు 5, వెండి రంగు ఇనుప నిచ్చన 1, హెచ్ పి మోటర్1, మొత్తం రికవరీ కాబడిన వాటి విలువ56,500 ఉంటుందన్నారు. అతనిని ఆదివారం రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వెంకటరత్నం, సురేందర్ నాథ్, రమేష్, రంజిత్ కుమార్ లను పై అధికారులు అభినందించడమే కాకుండా రివార్డులకు కూడా సిఫారసు చేయడం జరిగిందన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**లినాయుడుపేట, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నాయుడుపేటలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి పట్టిష్టే చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకోకుండా చర్యలు తిసుకున్నారు. పట్టణంలోని జడ్పీ బాలురు, బాలిక ల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, నారాయణ కళాశాల, ఎల్ ఏ సాగరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలను నిర్వహించారు.



## కల్పవృక్ష వాహనంపై శ్రీ కోదండరాముడు



**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు లోని శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా 11 వ రోజైన నేడు స్వామి వారు కృష్ణా అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు, స్వామివారికి సప్తవర్ణ మంగళ హారతులు, ప్రాకారాలు, నైవేద్యాలు సమర్పించారు ఆతరువాత కల్పవృక్ష వాహనంపై రాళ్ళబూదుగూరు విధులలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈరోజు సేవకు ఉభయ దారులుగా వెంకటేశ్వర యూత్,రాళ్ళబూదుగూరు ఎగువ వీధి వాస్తవ్యుల చే మరియు రామేగౌని పల్లి గ్రామస్తులచే నిర్వహించారు.తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. బ్రహ్మోత్సవాల భాగంగా నిత్య అన్నదానం, కోలాటాలు డీజే కార్యక్రమాలు నిర్వహించారు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు పరీక్షకు 13 మంది గైర్హాజర్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో సోమవారం మండలంలో విద్యార్థిని విద్యార్థులు మొదటి రోజు తెలుగు పరీక్షకు 1348 మంది హాజరు కావలసి ఉండగా 1335 మంది మాత్రమే హాజరయ్యారని, 13 మంది గై ర్హాజరు అయ్యారని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

## పశువులకు ఉచిత కృత్రిమ గర్భధారణ సేవను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాల కేంద్రంలో పశుసంవర్థక శాఖ-పశు గణాభివృద్ధి సంస్థ,ఎన్ డి డి బి రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పశువులకు ఉచిత లింగ నిర్ధారిత వీర్యం, కృత్రిమ గర్భధారణ సేవను మండల పశు వైద్య అధికారి సయ్యద్ చాహతుల్లా ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ 1300 రూపాయల విలువ చేసే వీర్యాన్ని పేయ దూడ పుట్టించగలిగే వీర్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో కుప్పం నియోజకవర్గంలోని పాడి రైతులకు ఉచిత సేవలు లభించిందని తెలిపారు.ఈ వీర్యం ద్వారా పుట్టే దూడలకు అధిక పాల దిగుబడి సామర్థ్యం ఉంటుందని పాడి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ పాడి పశువులకు ఉచిత లింగ నిర్ధారిత వీర్యం, కృత్రిమ గర్భధారణ సేవలను మండలంలోని పాడి రైతులకు అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియ జేస్తూ మండలంలోని ప్రతి పాడి రైతు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గుంజార్లపల్లి సర్పంచ్ ఇ.విజయరామిరెడ్డి, చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ రమేష్,నాగరాజు,,పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## టైర్ పగిలి బోల్తాపడిన ద్విచక్ర వాహనం .. వ్యక్తికి గాయాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకూరపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి కుమారుడు రెడ్డి శేఖర్ పలమనేరు చౌడేపల్లి ప్రధాన రహదారిలో తన స్వగ్రామమైన తోటకూరపల్లకి చౌడేపల్లి నుండి రాత్రి 9 గంటల 30 నిమిషాలకు బయలుదేరగా చిత్రేడ్పల్లి సమీపంలో శివాలయం దేవస్థానం యందు ద్విచక్ర వాహనం టైరు పగిలి అదుపుతప్పడంతో కాలు విరిగింది. స్థానికుల గుర్తించి హుటాహుటిన 108 వాహనం కాల్ చేయగా ప్రథమ చికిత్స కోసం చౌడేపల్లి ప్రభుత్వం తరలించగా మెరుగైన చికిత్స కోసం మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది.

## 50 శాతం రాయితీతో మామిడి కాయల కవర్లు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఉన్న మామిడి రైతులకు మామిడి ఫ్రూట్ కవర్లు 50 శాతం రాయితీ పై ఇవ్వబడును.ఒక రైతుకు రెండున్నర ఎకరాలకు10 వేలు కవర్లు ఇవ్వబడును. ఒక కవరు పూర్తి ధర రెండు రూపాయలు కాగా రైతు కట్టవలసిన మొత్తం ఒక రూపాయి ఒక కవరుకు.మామిడి కాయలు నిమ్మకాయ సైజ్ లో ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన కాయ మంచి రంగు, నాణ్యత కలిగి మార్కెట్ లో అధిక ధర పలుకుతుంది.కనుక కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర కానీ,ఉద్యాన అధికారి (7995086957) కానీ సంప్రదించండి.మామిడి కవర్లు పలమనేరులోని మొరం రైతు సేవా కేంద్రం నందు పంపిణికి చేయబడునని ఉద్యానవన సేక అధికారిని లక్ష్మీ ప్రసన్న తెలిపారు.



# తిరుపతిలో ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

### -జిల్లా కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల విజ్ఞప్తి

తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్: జిల్లా కేంద్రమైన తిరుపతిలో ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యుఐ, ఐసా, జిఎన్ఎస్,నల్సా విద్యార్థి సంఘాల నాయకులు కలెక్టర్ వెంకటేశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ నందు విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాయలసీమలోనే విద్యా రంగా నికి పేరుగాంచిన తిరుపతిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్సీ ఎస్టీ డీఎస్సీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ లేక పోవడం దారుణమని అన్నారు. రాయలసీమలో కేవలం అనంతపూర్ లోని ఒక ప్రైవేట్ సెంటర్‌కు ఉచిత కోచింగ్ సెంటర్ ఇచ్చి.. కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల విద్యార్థులు అక్కడికి వెళ్లి మూడు నెలల పాటు కోచింగ్ తీసుకోవడం ఖర్చుతో కూడుకున్న అంశమని అన్నారు. అలాగే అభ్యర్థులకు దూరభారాలు కూడా ఉంటాయని ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నటువంటి డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న రోజుల్లో విడుదల చేస్తామని విద్యాశాఖ నారా లోకేష్ హామీ ఇచ్చిన కారణం చేత,ఇప్పుడు అభ్యర్థులు వివిధ ప్రాంతాల నుంచి ఒకే ప్రాంతానికి వెళ్లి కోచింగ్ తీసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని వాళ్ళు తెలిపారు. తిరుపతి నగరంలో ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థుల కోసం తక్షణమే ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్ని అభ్యర్థించారు.కలెక్టర్ స్పందిస్తూ తిరుపతి నగరంలో ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు అక్బర్, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఓం రాజ్, జిఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ నాయక్, నల్సా వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్ అలాగే డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో జరుగుతున్న పది పరీక్షలకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఉన్నత పాఠశాలలో 10 పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. ఏ కేంద్రంలో 287 మంది విద్యార్థు లు పరీక్షలు రాయాల్సి ఉండగా 284 హాజరయ్యారని బి కేంద్రంలో 213 మందికి గాను 208 మంది పరీక్షలు రాశారని ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు ఆయా కేంద్రాల్లో మంచినీరు విద్యుత్ ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. తహసిల్దార్ హనుమంతు ఆదేశాల మేరకు వీఆర్వోలు విజయ్ కుమార్ రెడ్డి శ్రీపతి రెడ్డిలు పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించారు.

## భాజపా మండల అధ్యక్షునిగా బాలాజీ ఏకగ్రీవం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండ లంలో సోమవారం జరిగిన బీజేపీ మండల అధ్యక్ష ఎన్నిక లలో యస్. బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మండలానికి చెం దిన వివిధ పంచాయతీలకు సంభందించిన భాజపా పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకుల సమక్షంలో ఎన్నికలు జరుప గా ఆర్వోగా భాజపా జిల్లా ఇంచార్జి రాటకొండా విశ్వనాథ్, ఎలక్షన్ అబ్జర్వర్‌గా తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వరప్రసాద్ ఆధ్వ ర్యంలో జరిగిన ఎన్నికలో సత్యవేడు బాలాజీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ అభివృద్ధికి కృషి చేయగలడనే నమ్మకం ఉందంటూ పోలింగ్ బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకు లు తెలుపగా ఎలక్షన్ అధికా రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షు డు ఎస్ బాలాజీ, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం పోలింగ్ బూత్ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు మునికృష్ణయ్య ఎస్సీ మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షులు, బండారు మోహన్ బాబు ఎక్స్ ఎంపిటిసి, వెంకటేశ్వర శెట్టి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సత్యవేడు మాడలానికి చెందిన పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలో ఏడు సెంటర్లు యందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం1100 అభ్యర్థులు పాల్గొనవలసి ఉండగా 12 మంది అభ్యర్థులు పరీక్షహాజరు కాలేదు. ఇందులో ప్రభుత్వ బాలుర హై స్కూల్ నందు 232 మంది, శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నందు 240మందికి ముగ్గురు, రంగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 70మందికి ఒక్కరు, తొండవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 195 మందికి ఒక్కరు, పనపాకం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు64 మందికి ఒక్కరు, చంద్రగిరి శ్రీ చైతన్య చిల్డ్రన్స్అకాడమీ నందు164 మందికి ఇద్దరు, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 135 మందికి నలుగురు మొత్తం 12 మంది పరీక్షలకు హాజరుకాలేదు. మొత్తం1100 మంది హాజరు కావలసి ఉండగా12మంది గైర్హాజరు కావడంతో 1088 మంది పరీక్షలకు హాజరయ్యారని ఎంఈఓ లలిత కుమారి ఎంఈఓ 2 భాస్కర్ బాబు సంయుక్తంగా తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ రష్మిత



**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. సోమవారం పానాటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్ర మం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందిం చడం జరుగుతుందని తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భ వతులకు తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగు లకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందిస్తారన్నారు. వేసవి కాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. పానాటూరు గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, వీరలక్ష్మి, భారతి, కోకిల, 104 సిబ్బంది ప్రవీణ పాల్గొన్నారు.

## సిఎంసి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలందించాలి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం చీలాపల్లి నందు గల సీఎం సి, వేలూరు నందుగల సిఎంసి హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందించాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విద్యాధరికి ముస్లిం ఐక్యవేదిక నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షౌకత్ మీడియాతో మాట్లాడుతూ చీలాపల్లి నందు సీఎం సి హాస్పిటల్ ను నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 300 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వడం జరిగిందని, కానీ నేడు నిరుపేదలకు సేవలు అందించడంలో సిఎంసి కార్పొరేట్ విధానాన్ని అనుసరిస్తోందని, ప్రభుత్వం నిరుపేదలకు సైతం నాణ్యమైన వైద్యం అందాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సిఎంసి యాజమాన్యం అందించాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సైతం చర్యలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రషీద్ భాయ్, ఫిరోజ్ భాయ్,ఇస్మాయిల్ ఖాన్, సర్దార్, డ్రైవర్ బాబు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచి మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేశవ కుప్పం పంచాయతీ, జీలావారి కండ్రిక గ్రామం మాజీ తెలుగు దేశం పార్టీ సర్పంచ్ చంగల రాయులు మందడి అనారో గ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి జనసేన పార్టీ నాయకులు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయ యాదవ్, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు , కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి జనార్దన్ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రవి యాదవ్, రాధాకృష్ణ యాదవ్, హేమంత్ రెడ్డి, రవిరాజు లక్ష్మి, తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ పనిచేసినప్పుడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. ఇతని అభివృద్ధి చేసిన సేవలు మరువ లేవన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో కొండమల్లీశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తుల కు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పదవీ విరమణ చెందిన ఉద్యోగుల తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి పింఛన్దారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఐ వెంటనేట ప్రకటించాలన్నారు. తమకు రావాల్సిన డిఏ బకాయిలు వెంటనే ఇప్పించాలన్నారు, వాటి సొమ్ము తీసుకొని చాలామంది మరణించారు అన్నారు. పిఆర్సి తగిన 70 సంవత్సరాలు 10 శాతం, 75 సంవత్సరాలు 15% పునరుద్ధరించాలన్నారు. ఈ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చంగమ్మ, విజయ్ కుమార్, నాగభూషణం, పెరియ్య సామి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బియ్యపుకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన పటాన్ ఫరీద్ తన అనుచరులతో కలిసి మ ర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా బియ్యపు మధుసూదన్ రెడ్డికి సాలువ కప్పి, భారీ గజమాల వేసి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పటాన్ ఫరీద్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్ష పదవిని ఇచ్చిన బియ్యపు మధుసూదన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మైనార్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,షేక్ సిరాజ్ బాషా, మహమ్మద్ బాషా. గోరా. చాంద్ బాషా, ఫజల్, ఆరిఫ్, అస్లాం, బావాజీ, జమాల్ బాషా, షర్మిల ఠాగూర్, మహబూబ్ బాషా, కాలేషా, మీం పెన్షన్ దార్ల సమన్వాన్, ఆల్తాఫ్, బాబు, షాకీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ ఆధ్వర్యంలో ముచ్చువోలు గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో కొట్టే సాయి, దండి రాఘవ య్య, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, అరిగల వేణుగో పాల్, ఢిల్లిబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కత్తిర పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైంది. రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 186మంది పరీక్షలకు హాజరు కావాల్సిందిగా, దానిలో 183 మంది హాజరై ముగ్గురు గైరాజరయ్యారు. కత్తిర పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 244 మంది హాజరు కావాల్సిందిగా దానిలో 242 మంది హాజరై ఇద్దరు గైర్ హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులని సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి పంపడం జరిగింది. పరీక్షా కేంద్రాలను సీఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ పరిశీలించారు. ఈ పరీక్షలకు చీఫ్ గా నీరజ రాణి, చంద్ర నాయక్, డిపార్ట్మెంట్ అధికారులుగా కేశవులు, ఉమా శంకర్ వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఆమలలో ఉన్నట్లు తెలిపారు.



## విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం : ఎలక్ట్రికల్ ఎస్సీఈ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని ఏపీ ఎస్పీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు అన్నారు .సోమవారం మిట్ట కండ్రిగ, కమ్మ కండ్రిగ గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమా న్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి సమస్య పరిష్కారం కార్యాలయంలో ఫోన్ నెంబర్ కాల్ చేసి వెంటనే తమ సమస్యలను వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని 25 సంవత్సరాల పాటు చాలా చేశాను సోలార్ ప్రతి ఇంటికి పెట్టేం దుకు కిలో వాట్ 60 వేలు ఒక కిలో వాట్ విద్యుత్తు ఏడు రూపాయలు ప్రభుత్వం ఇబ్బంది లేకుండా నారావారిపల్లెలో నిర్వహించడం అదే ప్రకారం జిల్లాలోని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. గ్రామా ల్లో పలు విద్యుత్ సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు ,ప్రతి సమస్యను రాతపూర్వకంగా నమోదు చేసుకుని పరిష్కరించి తిరిగి ఫిర్యాదుదారునికి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఏడి శంకర య్య ,ఏ ఈ గిరిబాబు ప్రతిపాదనలు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను తె లుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కోరా హరి ప్రసాద్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, బాల వీరయ్య నాయుడు, తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, జగదీష్, వేణుగోపాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## లోకోస్ యాప్ వల్ల ఒకే చోట పొదుపు సంఘాల సమగ్ర సమాచారం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** లోకోస్ యాప్ వల్ల ఇకపై పొదుపు సంఘాల సమగ్ర సమాచారం ఒకే చోట అందు బాటులోకి వస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు గ్రామీణాభివృద్ధి సంస్థ( వెలుగు) ఏపిఎం డాక్టర్ డాంగే యా దవ్ చెప్పారు.సోమవారం స్థానిక శ్రీశక్తి భవనంలో లోకోస్ యాప్పై సంఘమిత్రల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక రుణాలపై పారదర్శకత ఉండేవిధంగా లోకోస్ యా పును తీసుకొస్తున్నట్టు గుర్తు చేశారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలు స్తుండగా సంఘాలను మరింత పటిష్టం చేసేందుకు సెర్ప్ ప్రత్యేక చర్య లు చేపట్టిందన్నారు. ఇదివరకు ఒక్కో పథకం ఒక్కో యాప్లో నమోదు చేశారు. అయితే ప్రస్తు తం దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ జీవనోపా దుల మిషన్(ఎన్ ఆర్ఎల్ఎం) ఆధ్వర్యంలో లోకోస్ అనే కొత్త యాప్ మే నుంచి అందు బాటులోకి వస్తుందన్నారు. దీనిపై సంఘమిత్రలు అవగాహన పెంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్లు పురుషోత్తం, పుల్లయ్య, మంగయ్య, పలువురు సంఘమిత్రలు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు ఏర్పాటు చేసిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు సంబంధించిన డాక్టర్లు. ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డాక్టర్లు కోరడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ల గురించి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని ప్రత్యేకమైన నిధులతో సదుపాయాలని సమకూరుస్తా మని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు అత్యవసర పనులకు పట్టణం ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్ కు 10,000 రూపాయలు చొప్పున పట్టణంలో 3 పీహెచ్ సి సెంటర్లకు 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు. పీహెచ్సీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు: జనసేన పార్టీ



**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ లావణ్య కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా అత్యంత అద్భుతంగా కనివిని ఎరుగని రీతిలో జయకేతనం సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యక ర్తలకు, కేవిబిపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ వీం మహిళలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిజేశారు. ముఖ్యంగా సత్యవేడు నియ్పెజక వర్గం నుండి వందలాదిమంది సభకు తరలి రావడం చాలా సంతోషంగా వుందని, ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా అందరూ గమ్యస్థాలు చేరుకున్నారని అన్నారు. అధ్యక్షులు పవణ్ కళ్యాణ్ ప్రసంగాన్ని అందరూ విని రాత్రి 10 గంటల నుండి అందరూ తిరుగు పయనం అయ్యామని థామస్ తెలి పారు. ఈ సభకు 2 తెలుగు రాష్ట్రాల నుండి నాయకులు కార్యకర్తలు లక్షలాదిమంది తరలి వచ్చారని వి థామస్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ కేవీబీపురం మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్, జనసేన నాయకులు వెట్టి రాజేష్, స్టీభన్, వెట్టి విజయ్, జానికా పురం సిద్ధు, కండ్లురు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**- తొలిరోజు తెలుగు పరీక్షకు నలుగురు విద్యార్థుల గైర్హాజరు**



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు తడలో రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవి స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నారు. రెండు సెంటర్లలో 286 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉంది అయితే ప్రభుత్వ బాలుర పాఠశాలలో 174 మందికి గాను 172 మంది హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా బాలికల పాఠశాల నందు 112 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ కే మల్లికార్జున్ రావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీరు ఫర్నిచర్ విద్యుత్ మరియు ఆరోగ్య శాఖ సిబ్బందిని నియమించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూళ్లూరుపేట సీఐ పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై కే కొండప నాయుడు తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లి ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లు ఎంఈఓ కే మల్లికార్జునరావు తెలిపారు.



# ప్రాణమున్న శివలింగ క్షేత్రం... శ్రీకాళహస్తీశ్వరాలయం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకాళహస్తి క్షేత్రం.


స్వామి వారి నిజ రూప దర్శనం

**ప్రాచీన వాస్తు శిల్పకళల కాణాచి...** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. భారతదేశంలో అత్యంత ప్రాచీన మైన, పంచభూత లింగాలలో నాలుగవది అయిన వాయు లింగం ఇక్కడ పూజలందుకుంటుంది. అద్భుతమైన భారతీయ వాస్తు కళకు ఈ ఆలయ నిర్మాణ శైలి అద్దం పడుతుంది. శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో నిర్మించిన గాలిగోపురం, చెక్కు చెదరని రీతిలో కనిపించే వెయ్యి కాళ్ల మండపాలు ఆలయంలో ప్రధాన ఆకర్షణలు. కళంకారీ కళకు శ్రీకాళహస్తి పెట్టింది పేరు.

**అద్భుతం.. అఖండం... ప్రాణవాయు శివలింగం**

శ్రీకాళహస్తి ఆలయ గర్భగుడిలో కొలువై ఉన్న శివలింగానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ శివ లింగాన్ని ప్రాణం గల శివలింగంగా భక్తులు విశ్వసిస్తారు. దీనికి ఓ ప్రత్యేక కారణం కూడా ఉంది. గర్భగుడిలో ఉండే అన్ని దీపాలు నిశ్చలంగా ఉన్నా శివలింగం ఎదురుగా ఉండే అఖండ జ్యోతి మాత్రం ఎప్పుడూ వెలుగుతూనే ఉంటుంది. వాయు లింగంగా కొలువైన స్వామి వారి ఉచ్ఛ్వాశ నిశ్వాసల కారణంగా దీపం ఎల్లప్పుడూ రెపరెపలాడుతుందని భక్తులు నమ్ముతారు. అంతే కాకుండా ఈ శివ లింగానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. దేశంలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాల్లో శివలింగానికి అర్చకులు అభిషేకాలు చేస్తుంటారు. కొన్ని చోట్ల భక్తులకు కూడా ఆ అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ శివలింగాన్ని మాత్రం అర్చకులతో సహా ఎవరూ కూడా తాకరు. ప్రాణ వాయు లింగంగా పూజలందుకునే ఈ లింగం తెల్లని వర్ణంలో ప్రకాశిస్తూ కనిపిస్తుంది. అందుచేత శ్రీకాళహస్తీశ్వరున్ని కర్పూర లింగమని కూడా పిలుస్తారు. నవగ్రహ కవచంతో ఉండే ఈ శివలింగాన్ని ప్రతి రోజూ పచ్చ కర్పూరంతో అర్చకులు (తాక కుండానే) అభిషేకిస్తారు.



**మూడు మూగజీవుల చేత పూజలు...** శ్రీ అంటే సాలీడు, కాళము అంటే సర్పము, హస్తి అంటే ఏనుగు. ఈ మూడు మూగ జీవుల చేత పూజలందుకున్న కారణంగా ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు వచ్చినట్లు పురాణ కథనం. సాలెపురుగు, పాము, ఏనుగు ఆత్మలను తనలో విలీనం చేసుకుని స్వామి స్వయంభువుగా ఇక్కడ కొలువైనట్లు చెబుతారు. ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం, సద్యోముక్తి క్షేత్రం, శివానందైక నిలయం, సత్య మహా భాస్కర క్షేత్రం అనే వివిధ పేర్లు ఉన్నాయి. ఇక్కడ అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగా, శ్రీకాళహస్తీశ్వరుడు పశ్చిమాభిముఖంగా దర్శనం ఇస్తారు. గణపతి ఉత్తర దిక్కుగా, దక్షిణామూర్తి దక్షిణ దిక్కుగా ఉంటారు. ఈ ఆలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి మొదట పాతాళ వినాయకుణ్ణి దర్శించుకుని తరువాత శ్రీకాళహస్తీశ్వరున్ని భక్తులు దర్శించుకుంటారు. పాతాళ గణపతితో పాటు ఈ క్షేత్రంలో వల్లభ గణపతి, మహాలక్ష్మి గణపతి, సహస్ర లింగేశ్వర దేవాలయాలు కూడా కనిపిస్తాయి. దేశంలో అతిపురాతన క్షేత్రాల్లో ఒకటైన ఈ దేవాలయంలో నిర్మాణ శైలి నుంచి మూలవిరాట్ వరకూ అడుగడుగునా ఆసక్తికర విషయాలు దాగి ఉన్నాయి.



**భక్తుడికే అగ్రతాంబూలం...** సాధారణంగా భక్తుడు ఎప్పుడూ భగవంతుని పాదాల చెంతన ఉంటాడు. కానీ శ్రీ కాళహస్తిలో ఇది భిన్నంగా కనిపిస్తుంది. పరమేశ్వరుడి పరమ భక్తుడైన కన్నప్పకు కొండపైన దేవాలయం ఉంటే, శ్రీకాళహస్తీశ్వరుడికి పాదాల కింద ఆలయం ఉంటుంది. అందుకే పరమేశ్వరున్ని భక్త వల్లభుడు అని కూడా పిలుస్తారు. మహాశివరాత్రి రోజున ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాల్లో తొలి పూజను కొండపై ఉన్న కన్నప్ప ఆలయంలో చేయడం విశేషం. పరమేశ్వరుడికి మహా భక్తులైన రోమస మహర్షి, ధూర్జటిల దేహాలను కూడా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమాధి చేశారు. ఆలయ రాజద్వారం దాటే గడప కింద వారి దేహాలను ఉంచారు. వేశ్యకన్యలు, యాదవరాజు, వశిష్టుడు ఇలా ఎన్నో కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకుని ఉన్నాయి.

**రాహుకేతు శాంతిపూజలు..** శ్రీకాళహస్తి క్షేత్రం అనగానే మొట్ట మొదటి గుర్తొచ్చేది రాహు కేతు శాంతి పూజలు. శ్రీకాళహస్తీశ్వరుడికి ఉండే నవగ్రహ కవచం ద్వారా రాహు కేతువులతో పాటు గ్రహాలన్నీ పరమేశ్వరుడి అదుపులో ఉంటాయన్నది భక్తుల నమ్మకం. ఇక జ్ఞాన ప్రసూనాంబకి కూడా కేతువు వడ్డాణంగా ఉంటాడు. అందువల్ల ఈ క్షేత్రంలో రాహు కేతు శాంతి పూజలను ప్రముఖంగా నిర్వహిస్తుంటారు. ఆలయంలో జరిగే ఈ శాంతి పూజల్లో ఒకే సారి వందల సంఖ్యలో ప్రజలు పాల్గొంటారు. సాధారణంగా శైవ క్షేత్రాల్లో నవగ్రహ మండపం విడిగా ఉంటుంది. కానీ ఇక్కడ నవగ్రహాలన్నీ కాకుండా కేవలం శనీశ్వరుడికి మాత్రమే మండపం ఉంటుంది. శని త్రయోదశి రోజున ఇక్కడ శనీశ్వరుడికి చేసే అభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు.

**చెంగల్వ రాయుని ఆలయం...** శ్రీకాళహస్తి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వల్లీదేవసేన సమేత చెంగల్వ రాయునిగా కొలుస్తారు. ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఈ పేరు ఉండదు. అదే విధంగా ఆలయంలో ఉండే మరో ప్రధాన ఆకర్షణ సహస్ర నామ మండపం. శ్రీకాళహస్తి ఆలయంలో ఎక్కడా ఆకాశం కనిపించదు. కానీ ఈ మండపంలో ప్రత్యేకంగా కేటాయించిన గుర్తుల వద్ద నిలబడి చూస్తే స్వామి శిఖరం, అమ్మవారి శిఖరం, భక్త కన్నప్ప ఆలయ శిఖరాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ మండపంలో ధర్మరాజు, యమధర్మరాజు, చిత్ర గుప్తులు ప్రతిష్టించిన శివలింగాలు కూడా కనిపిస్తాయి.

**ఆధ్యాత్మిక, పర్యాటక నిలయం...** ఎన్నో ప్రత్యేకతలు, విశిష్టతలతో కూడిన శ్రీకాళహస్తి క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక నిలయంగా మారింది. ఈ క్షేత్రాన్ని ఒక్క సారి సందర్శించినవారు మళ్లీ మళ్లీ సందర్శించేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక క్షేత్రమైన తిరుమల నుంచి కేవలం 40 కిలోమీటర్ల దూరంలో శ్రీకాళహస్తి క్షేత్రం ఉంది. కాబట్టి తిరుమలకు వెళ్లే టూరిస్టులు, భక్తులు శ్రీకాళహస్తిని కూడా సందర్శిస్తుంటారు. తిరుమల నుంచి ప్రతి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుంది. శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శనం చేసుకున్న వారు సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. రాహు కేతు పూజలు ప్రతిరోజు దేవస్థానంలో 5000 వరకు జరుగుతాయి. ఫిబ్రవరి 21వ తేదీ నుండి మార్చి 6వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ఎమ్మెల్యే



భక్తుల కొంగుబంగారమైన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తరిస్తున్నారు. దేవస్థానం పవిత్రతను కాపాడుతూ భక్తితో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరాటంకంగా జరిగేలా తన వంతు కృషి చేస్తున్నారు. ఇటీవల మహా శివరాత్రి ఉత్సవాలకు సేవా కమిటీని కూడా ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ 20 మందితో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సేవా కమిటీని ఏర్పాటు చేసేలా ఆయన చొరవ తీసుకున్నారు. దేవాదాయశాఖ బోర్డుకు బదులుగా సేవా కమిటీని ఏర్పాటు చేశారు.

# డిగ్రీ కళాశాల భూములను కాపాడండి సార్... నాయుడుపేటలో కదం తొక్కిన విద్యార్థులు

**కళాశాల స్థలాన్ని కాపాడుకుంటాం**

**రోడ్డెక్కిన డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు**

**కాళహస్తి హైవే భారీగా ర్యాలీ... సంఘీభావం ప్రకటించిన ఏబీవీపీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ క్రీడా మైదానాన్ని ఆక్రమణల పర్వంనుండి కాపాడాలని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు సోమవారం డిగ్రీ కళాశాల నుండి ర్యాలీగా బయలుదేరి నాయుడుపేట శ్రీకాళహస్తి జాతీయ రహదారి వరకు రాస్తారోకో నిర్వహించారు.క్రీడా మైదానాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం శ్రీకాళహస్తి జాతీయ రహదారి పక్కన టెంట్ వేసి ఆందోళనకు దిగారు. సుమారు నాలుగు ఎకరాల 15 సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని జిల్లా అధికారులే కబ్జా నుంచి కాపాడాలని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. క్రీడా మైదానాన్ని కాపాడాలంటు నినాదాలు చేశారు. పెద్ద ఇభారీ ర్యాలీ నిర్వహించారు. కాళహస్తి హైవే ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ కాలేజీలో ఆక్రమణలను అడ్డుకుంటామని, అవసరమైతే ప్రాణాలైన అర్పించి కాలేజీని కాపాడుకుంటామన్నారు. కాలేజీ, గ్రౌండ్స్ మాసొత్తు అని ఆకతాయి కాలేజీ ప్రాంగణంలోకి ప్రవేశించి మద్యం సేవించి నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదనను అధికారులు గుర్తించి కాలేజీ ప్రాంగణంలోకి ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని విద్యార్థిని విద్యార్థులు ప్రాధేయపడ్డారు. కాలేజీ స్థలాన్ని కాపాడాలని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున తాము మరింత ఉద్యమిస్తామన్నారు. కళాశాల స్థలాన్ని పరులపాలు కాకుండా కాపాడుకుంటామన్నారు.డిగ్రీ కాలేజీ క్రీడా మైదానం సర్వే నెంబర్ 173లో 4.15 ఎకరాల భూమిలో సమీపంలో ఉన్న భూపయ్య కాలనీవాసులు ఆక్రమించి గుడిసెలు వేశారన్నారు. అంతేగాకుండా స్థానికులు రాత్రి సమయాల్లో మద్యం సేవించి మద్యం బాటిల్ అక్కడే వదిలేయడం వల్ల విద్యార్థులుకు గాయాలవుతున్నాయన్నారు. క్రీడల సమయంలో, కాలేజీ నిర్వహించే ఫంక్షన్లలో ప్రైవేట్ వ్యక్తులు చొరబడి గొడవలకు దిగుతున్నారని ఆరోపించారు. డిగ్రీకాలేజీ మైదానాన్ని ఇటు కాలేజీ విద్యార్థులు, అటు అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ఉమ్మడిగా వాడుకుంటున్నామన్నారు. ఎన్‌సీసీ క్యాంపులు సమయంలో కాలేజి గ్రౌండ్‌లోనే ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాలలో ఉన్నట్లు అభద్రత భావం కలుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాలేజీ మైదానంలో ఉన్న ఆక్రమణలు తొలగించి ప్రహరీ గోడ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.






జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేయండి

## – కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఎంపికైన వారికి త్వరగా రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ లు నిర్వహించినా ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. 1:2 నిష్పత్తిలో లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద రుణాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలించి త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎల్.డి.ఎం.విశ్వనాథ్ రెడ్డి, సి.ఎం.ఎం. కృష్ణవేణి, సోము, బ్యాంకర్లను పాల్గొన్నారు.

# భక్త కన్నప్ప ఆటో స్టాండ్ ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఊరంధురు నేషనల్ హైవే బైపాస్ లో సోమవారం భక్తకన్నప్ప ఆటో స్టాండ్ ను శ్రీకాళహస్తి ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే పడిన తర్వాత శ్రీకాళహస్తి ఈశ్వర దేవస్థానంనకు వచ్చేటటువంటి యాత్రికులకు అర్ధరాత్రిలో బయట నుండి బైపాస్‌లో దిగే ప్రయాణికులకు వారిని పట్టణానికి చేర్చేందుకు వీలుగా ఈ స్టాండ్ ఉపయోగ పడుతుందన్నారు. ఆటోలను నడిపే డ్రైవర్లకు లైసెన్సులు, ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపల్సరీ ఉండాలని ఆటో డ్రైవర్లను కోరారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ట్యాక్సీ డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని వారికి బ్యాంకుల నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి. ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మురళి. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చారుశీల. వీధివిక్రయదారుల జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, బాబు భక్తకన్నప్ప ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మునికృష్ణ, తమీమ్, ధర్మేంద్ర, ఎస్.కె జుమ్లేష, ఉదయ్ కుమార్ యాదవ్, సుబ్రహ్మణ్యం. సంతోష్ కుమార్. మా బాషా, వాసు, రవి, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయండి



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, సెక్రటరీ గురు రాజారావు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం తదితరులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ముఖ్యమంత్రికి, ఆర్డీవో కు, తాసిల్దార్ లకు వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....1-7-2023 నుండి పిఆర్సి కమీషన్ ఏర్పాటు చేయవలసి ఉందని ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి కమిషనర్‌ని నియమించి ఐ ఆర్ ప్రకటించాలని కోరారు. మాకు రావలసిన డిఆర్ బకాయిలు పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. వాటి సొమ్ము తీసుకోకుండానే చాలామంది మరణిస్తున్నారు. గత పిఆర్సిలో తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పూర్వ పద్ధతిలో 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15 శాతం పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ హెచ్ ఎస్ కార్డుల పై వైద్యం చేయలేమని హాస్పిటల్ వారు చెబుతున్నారన్నారు. మెడికల్ రియంబర్స్మెంట్ పై చేయించుకోమంటున్నారు. ఆర్థిక వేసులుబాటులేక చాలామంది చేయించుకోలేకపోతున్నారన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ హెచ్ ఎస్ కార్డు పై క్యాష్ లెస్ వైద్యం పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరారు.

# ఘనంగా వైసిపి యువ నేత బియ్యపు ఆకర్ష్ రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు పాఠశాలలో పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్స్, పెన్సిల్స్ మొదలైనవి అందజేశారు. తొట్టంబేడు మండలం,పొయ్య, లింగమ నాయుడు పల్లి, రౌతు సూరమాల, మళ్ళి గుంట, కల్లిపూడి, గురుకుల పాలెం, చిన్న సింగమల, పెద్ద సింగమల, బసవయ్య పాలెం, ఇలగనూరులో సుమారు 1168 పుస్తకాలను ఉచితంగా పిల్లలకు అందజేశారు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం, వేలంపాడు, వాంపల్లి, ముచ్చివోలు, అక్కుర్తి,వెడం, ఓబులాయిపల్లి, ఎగువ వీధి, తొండమనాడు, రాచగున్నేరి, గొల్లపల్లి, రెడ్డిపల్లి, ఎంపెడు, అమ్మపాలెం, పుల్లారెడ్డి కండ్రిగ, ఎం ఎన్ సి కండ్రిగ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు సుమారు 4338 పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఏర్పేడు మండలం, భత్తయ్య కాలనీ, ముసిలిపేడు, సదాశివపురం, ఎండీ పుత్తూరు, చెల్లూరు, రావిళ్ళ వారి కండ్రిగ, కుక్కల గుంట గ్రామాలలో సుమారు 2600 పుస్తకాలను ఉచితంగా పిల్లలకు అందజేశారు.





# ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలోని స్థానిక రవీంద్ర భారతి పాఠశాల,ఎంజీఎం పాఠశాల నందు సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె వి యన్ కుమార్ ఉన్నారు.

# బ్యూరో ఆఫ్ ఇండియన్ (BIS) స్టాండర్డ్స్ బ్రోచర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రిసోర్స్ పర్సన్ డా. జనార్ధన్ తదితరులతో కలిసి బ్యూరో ఆఫ్ ఇండియన్ (BIS) స్టాండర్డ్స్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి15 న నిర్వహణ ఉంటుందని తెలుపుతూ వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధర్వంలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ డా యాసుఫ్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు కేటాయించాలి

## – నగరిలోని నియోజకవర్గంలోని మైనారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ పేదలకు ,కార్మిక వర్గానికి ఇంటి స్థలాలు కేటాయించాలి

## – విజయపురం మండలంలోని పాత ఆర్ కార్డు గ్రామస్తులకు గత ఆర్డిఓ ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలి



**నగరి, మేజర్ న్యూస్:** విజయపురం మండలంలో కె.వి.పురం జగనన్న పేరుపైన 85 మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ స్థలాలు చూపించలేదు. రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్ చేశారు. గరి నియోజకవర్గంలోని పేదలకు ఇంటి స్థలాలు కేటాయిం చాలని కోరుతూ సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన టవర్ క్లాక్ నుంచి ఆర్డిఓ కార్యాలయం మరొక ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయిస్తామని ప్రకటించడం జరిగింది నగిరి పట్టణంలో మరియు విజయపురం మండలాల్లో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో జగనన్న పేరు పని ఇచ్చిన ఇంటి పట్టాలకు ఇప్పటికీ చాలా మంది పేదలకి స్థలాలు మాత్రం చూపించలేదు కావున వెంటనే అధికారులు జగనన్న కాలనీలో ఇచ్చిన పట్టాలకు సంబంధించి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు నాకీరులో ఉన్న పేద మైనారిటీలకు రోజు వాళ్ళు కూలి కింద పని చేసుకుంటూ నేలకు 3000, 4000 ఇంటి బాడుగలు చెల్లించలేక కుటుంబ పోషణ భారంగా మారుతున్నది కావున అర్హులైన అందరికీ మీరు సర్వే చేసి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు పాత ఆర్ కార్డులో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీలకు పూర్తిస్థాయిలో సర్వే చేసి అర్హులైన వారందరికీ పంచాయతీలో ఉన్న భూమిని ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సిపిఐ ఆధ్వర్యంలో మేమే భూమి పైన పోరాటం చేసి పేదలకు పంచుతామని హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఇంటి స్థలాలు పేదలందరికీ ఇవ్వాలని గత నెల ఎమ్మార్వో కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్య కమీషనర్‌కి అర్జీలు ఇవ్వడం జరిగింది కనీసం అధికారులు స్పందించలేదు. ఈ రోజు సిపిఐ ఆధ్వర్యంలో నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కార్పొరేషన్ లో పనిచేయు మున్సిపల్ కార్మికులకు స్వీపర్ష కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది. కానీ నగిరిలో మాత్రం ఇంతవరకు ఏర్పాటు చేయలేదు కావున ఇప్పటికైనా నగిరి మున్సిపల్ కార్మికులకు స్వీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .నగరి ఆర్డిఓకి సిపిఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలకు సంబంధించి వినతిపత్రం ఆర్జీలు ఇవ్వడం జరిగింది అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ కేవీపురం పాతార్కాడు గ్రామాలకి నేరుగా పరిశీలించి న్యాయం చేస్తామని నగిరిలో పట్టణంలో వచ్చినటువంటి ప్రతి అర్జీని మేము సర్వే చేసి అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి శాఖ మరియు శేఖర్ శిరవుద్దీన్ రవి రాజా బాలసుబ్రమణ్యం నాగరాజు చిన్న రాజు సేటు రఫీ సతీష్ శేఖర్ చంద్ర చందామర్రై మహిళా సంఘం నియోజకవర్గ నాయకులు శ్యామల, రాధా, కవిత, మౌనిక, భూలక్ష్మి, ఎల్లమ్మ పార్వతి, హంస, రహమతు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.